నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 06, నవంబర్ 2023

పేజీలు: 04




## అచ్చంపేట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

### హైదరాబాదులో అచ్చంపేట కార్యక్రమానికి అద్భుతమైన స్పందన

- హైదరాబాద్ నడిబొడ్డులో నివసించే వేలాది మంది ఓటర్లతో ముఖాముఖి సమావేశం
- ఉప్పెనలా తరలివచ్చిన ప్రజానీకం..
- 50వేల మెజారిటీతో హ్యాట్రిక్ విజయం మనదే..
- అడుగడున ప్రజా నాయకుడు గువ్వల బాలరాజుకు బ్రహ్మరథం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 5:

**నా అచ్చంపేట ప్రజానీకానికి** కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితమై, ప్రజల వెన్నంటే జీవితాంతం ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని నాగోల్ సమీపంలో అనంత రాంరెడ్డి గార్డెన్‌లో అచ్చంపేట నియోజకవర్గం ప్రజలతో ముఖా ముఖి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదులో అచ్చంపేట అనే కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మిగతా 2లో..






## వలసవాది చేతిలో మోసపోయాం

- తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండండి
- వలసల బతుకు వద్దు.. స్వచ్ఛ బతుకే ముద్దు
- హైదరాబాదు నడిబొడ్డులో అచ్చంపేట ప్రజల ఆత్మీయ సమ్మేళనం
- వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం
- ప్రజలు ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేయండి
- హాజరైన జిల్లా అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ, పలువురు నేతలు

2

## ఎర్రబెల్లి జిమ్మిక్కులు పాలకుర్తిలో చెల్లవు

### యశస్విని రెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు

- ఎర్రబెల్లి మాస్ ఇమేజ్‌కు ఈ ఎలక్షన్‌తో ఎండ్ కార్డు
- ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీల గురించి చెప్పండి
- కార్యకర్తలతో కాంగ్రెస్ పాలకుర్తి ఇంఛార్జీ ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 05:

**ఈ ఎన్నికల్లో ఓడగొట్టి** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి నుంచి పర్వత గిరికి పంపడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జీ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు.ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేయడంలో ఎర్రబెల్లి దయాకర్ రావు దిట్ట అని, అయితే ఆయన జిమ్మిక్కులు తన దగ్గర పని చేయవని అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌తో కలిసి ఝాన్సీరెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఝాన్సీ రెడ్డి ఫైర్ అయ్యారు.15 ఏళ్లు పాలకుర్తి ఎమ్మెల్యేగా పని చేసిన దయాకర్ రావు ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.తాము డబ్బు కోసం రాజకీయాల్లో కి రాలేదని.. ప్రజలకు సేవ చేయడానికే వచ్చామని ఆమె అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే పాలకుర్తిని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

నా కోడలి చేతిలో మిగతా 2లో..



## అచ్చంపేట ప్రజానీకానికి జీవితాంతం

# రుణపడి ఉంటా..









(మొదటిపేజీ తరువాయి..)

నల్లమల్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అచ్చంపేట ప్రాంతానికి తెలంగాణ ప్రభుత్వ హాయంలోనే సంక్షేమం, అభివృద్ధికి నోచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అచ్చంపేట నియోజకవర్గం అంధకారానికి గురైందని తెలిపారు. రాజకీయంగా జన్మనిచ్చిన నా అచ్చంపేట ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటనన్నారు. ఎవ్వరికి చిన్న ఆపద వచ్చిన వెంటనే ఆదుకుంటున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, అదే విధంగా ఉప్పునుంతల మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించినట్లు వివరించారు. నా ప్రజలు, రైతన్నలకు సాగునీరు అందించేందుకు అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు తన చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాగునీరు అందితే ఈ ప్రాంతం మొత్తం పచ్చబడి రైతులు, ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తుందన్నారు. ఈ సమావేశానికి 10వేల నుంచి 12వేల మంది హైదరాబాదులో నివసించే ఓటర్లు నా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్య కర్తలు, పిలిచిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ నా కుటుంబ బంధువులు ఇంత పెద్ద ఎత్తున హాజరు కావడం నాకు సంతోషం కలిగిందన్నారు. ఉప్పెనలా గర్జించిన ప్రజానీకంతో అచ్చంపేట గడ్డపై రానున్న ఎన్నికల్లో 50వేల మెజారిటీతో హ్యాట్రిక్ విజయం మనదే అంటూ ఉత్సాహంగా, ఈలలు వేస్తూ కేరింతలు కొట్టారు. అడుగడున ప్రజా నాయకుడు ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు హైదరాబాదు నడిబొట్టులో హైదరాబాద్ పట్టణంలో ఉంటున్న నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీ కి పంపాలని ఓటరు మహాశయులను కోరారు. అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలకు ప్రలోభాలకు గురికాకుండా అభివృద్ధి అంటే ఏంటో చూపించే మహా నాయకుడు సీఎం కేసీఆర్ కు మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అచ్చంపేట గడ్డ గులాబీ అడ్డగా మారాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటు వేసి అచ్చంపేట హ్యాట్రిక్ దిశగా ముందుకు తీసుకువెళ్లాలని ఓట్లు మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మెన్, అచ్చంపేట ఎన్నికల ఇంఛార్జి ఇంతియాజ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, ,మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి జిమ్మిక్కులు పాలకుర్తిలో చెల్లవు

(మొదటిపేజీ తరువాయి..)

ఎర్రబెల్లికి ఓటమి తప్పదు.ఎర్రబెల్లి దయాకర్‌రావు విషయంలో నెంబర్ గేమ్ పక్కాగా పనిచేస్తోందని ఝాన్సీరెడ్డి అన్నారు. 1983లో దయాకర్ రావు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారని, 2023లో కూడా ఆయన ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. అలాగే 26 ఏళ్ల ప్రాయంలో దయాకర్ రావు మొదటిసారి రాజకీయాల్లోకి వచ్చారని, ఇప్పుడు అదే 26 ఏళ్ల తన కోడలు యశస్వినిరెడ్డి చేతిలో ఓడిపోయి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోబోతున్నారని ఎర్రబెల్లిపై సెటైర్లు వేశారు.నవంబర్ 30 జరిగే ఎలక్షన్స్ లో యశస్వినిరెడ్డి చేతిలో ఎర్రబెల్లి ఘోర పరాజయం మూటగట్టుకోపోతున్నారని అన్నారు.దయాకర్ రావు ముఖంలో ఆ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి మాస్ ఇమేజ్ కు ఈ ఎలక్షన్ తో ఎండ్ కార్డు పడుతుందని అన్నారు. యశస్వినిరెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు.పాలకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి యశస్వినిరెడ్డికి ఎలాంటి ఆటంకాలు లేవని ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. ఓటమి భయంతో ఎర్రబెల్లి దయాకర్ రావు లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో ఎర్రబెల్లి మైండ్ గేమ్ మొదలుపెట్టారని, ఆయన ఉచ్చులో పడొద్దని కార్యకర్తలు, ప్రజలకు సూచించారు.బీఆర్ఎస్ నాయకులు చేసే ఈ దుష్టచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి యశస్విని రెడ్డి పోటీ చేయడం ఖాయమని, ఆమె చేతిలో ఎర్రబెల్లి ఓడిపోవడం పక్కా అని ఆమె అన్నారు.గ్రామాల్లో తిరగండి.. ఆరు గ్యారెంటీల గురించి చెప్పండి..గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలని ఆరు గ్యారెంటీల గురించి చెప్పాలని ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనుల గురించి, అలాగే అధికారంలోకి వస్తే చేసే పనులు గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు.కొత్తగా పార్టీలోకి వచ్చినవాళ్లకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం పని చేయాలని కోరారు.పోల్ మేనేజ్ మెంట్ లో దయాకర్ రావు పీహెచ్ డీ చేశారని, ఆయన ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గ్రామాల్లో గడపగగప తిరగాలని సూచించారు. ఈ 25 రోజులు కష్టపడితే పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని అన్నారు. తనను,యశస్విని రెడ్డిని ఓఅక్కలా,ఓచెల్లిలా భావించి కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ 25 రోజులు కష్టపడితే పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలసవాది చేతిలో మోసపోయాం



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 05:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన బ్రతుకులు మారుతాయి అని ప్రతి ఒక్కరు కలలు కన్నా%శ%, వలసవాది చేతిలో మోసపోయాం, ఇక అలా జరగకుండా వలసవాదిని తమ ఓట్ల ద్వారా తరిమికొట్టాలని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని బాలాపూర్ చౌరస్తా ఫంక్షన్ హాల్లో అచ్చంపేట నల్లమల్ల బిడ్డల ఆత్మీయ సమ్మేళనం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నల్లమల్ల ప్రజల వలస బిడ్డలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ఉద్దేశించి మాట్లాడుతూ.. నేను పుట్టి పెరిగిన అచ్చంపేట గడ్డకు జీవితాంతం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం రాజకీయాల్లోని కొనసాగుతానని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎక్కడినుండి వచ్చిన వలసవాది కి అచ్చంపేటలో సుస్థిర స్థానం కల్పించడం పట్ల మనలా వలసవాదులను చేసి రాజమేలుతున్నాడని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల ప్రజలు హైదరాబాద్ పట్టణానికి వలసలు రావడంపై వంశీ కృష్ణ భావోద్వేగానికి గురయ్యాడు. తెలంగాణ రా ష్ట్రంలో వలసల బ్రతుకులు వద్దనుకుంటే, బ్రతకడా నికి పని దొరకక పట్టణ ప్రాంతాలను ఎంచుకుంటున్నారన్నారు. ఇదేనా మనం కోరుకున్న తెలంగా ణ, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏం మేలు చేశారని కెసిఆర్ కుటుంబం పై, స్థానిక ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు. మనం వలస వచ్చే బ్రతకడానికి ఇంకో వలసవాదే కారణమన్నారు. నిజంగా అచ్చం పేట అభివృద్ధి జరిగితే పొట్టకూటి కోసం వలసల బాట పట్టే వాళ్ళమా అని ప్రశ్నించారు. చిన్నతనం నుండే మా అమ్మానాన్న వ్యవసాయ కూలీలుగా పనిచేసి నన్ను ఉన్నత చదువులు చదివించారన్నారు. ఈ ప్రాంతంలో పుట్టిన వాన్ని మన ప్రాంత సమస్యలు, కష్టసుఖాలు, అన్నీ తెలిసిన నేను నా అచ్చంపేట ప్రజల అభ్యున్నతి కోసం నా ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తానన్నారు. పేద కుటుంబంలో నుండి వచ్చి మా ఫ్యామిలీ మొత్తం డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్నామని, మందికి ప్రాణం పోయ డమే మాకు తెలుసునన్నారు. డబ్బే మాకు ప్రధాన లక్ష్యం అయితే మా కుటుంబంలో నలు గురు డాక్టర్లే నిజంగా డబ్బు వ్యామోహం ఉంటే వేల కోట్ల రూపాయలు సంపాదించుకునే వాళ్లమని అన్నారు. ప్రజల ఆరోగ్య ప్రథమ కర్తవ్యం గా డాక్టర్ వృత్తిలో ఉండి నా నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు సేవలందిస్తున్నానని తెలిపారు. 2004 నుండి 2028 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన నేను నా నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పనిచేయడం జరిగిందన్నారు. మూడు పర్యాలుగా ఓటమి చవిచూసిన నేను ఎక్కడ కూడా వెనకడుగు చేయకుండా, నా ప్రాంత ప్రజల వెన్నంటూ ఉండి వారి బాగోగులు కష్టాలను తెలుసుకుంటూ మీ మధ్యనే ఉంటున్నానని గుర్తు చేశారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో అచ్చంపేట నా నల్లమల్ల బిడ్డలు నాకు కాంగ్రెస్ పార్టీ తరఫునుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గ ప్రజలు మీ ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని వచ్చిన ప్రజానీకాన్ని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేరానికి వచ్చిన ప్రజలతో తనకున్న సత్సంబాంధాలను పంచుకుంటూ తన మనసులో మాటను ప్రజలకు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రాజేందర్, సీఎం రెడ్డి, మంత్రియ నాయక్, మోపతయ్యలతో పాటు ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, వందలాదిగా హాజరు కావడం జరిగింది.



# పాలకుర్తి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే బీజేపీ లక్ష్యం



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 05:**

నియోజకవర్గం బిజెపి లక్ష్యమని పార్టీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు.బిజెపి పాలకుర్తి అభ్యర్థి రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ పట్టణ కేంద్రంలోని 1, 2, 3, 4 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈప్రచారంలో బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి తనయుడు లేగా వెంకట్ రెడ్డి, కూతురు బద్దం సృజనారెడ్డిలు పాల్గొని తండ్రి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేశారు. ఈసందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యమని, బీజేపీ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు.తొర్రూర్ పట్టణంలో వంద పడుకల ఆసుపత్రి, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఎస్టీవో కార్యాలయం, మినీ ట్యాంక్ బండ్, మినీ స్టేడియం, ఫైర్ స్టేషన్ వంటి హామీలు ఇచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు వాటిని నెరవేర్చ లేదని, మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగు తున్నాడని ప్రశ్నిం చారు. స్థానికుడైన లేగా రాం మోహ న్ రెడ్డి ఆశీర్వ దించి స్థానికే తరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను పాలకుర్తి నుండి తరిమి కొట్టా లని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, ఎస్సీ మోర్చ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, నాయకులు మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, జలగం రవి, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, పప్పుశెట్టి సంతోష్, సిహెచ్.విజయ్ కుమార్, నూకల నవీన్, శివసాయి, శ్రీనాథ్, గంధం రాజు, చలపతి, తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

**ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి**
**నేటి ఫోకస్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల్ హరిదాసుపు గ్రామం జాలి గుట్ట తండా కొండాపూర్ మండల్ ప్రచార కమిటీ చైర్మన్ బలిజ గూడెం నాగేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మన బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టినటువంటి పథకాలు కళ్యాణ లక్ష్మి వృద్ధాప్య పింఛన్ వికలాంగులకు పింఛన్ ఒంటరి మహిళలకు రైతుబంధు కెసిఆర్ కిట్టు నిరంతర విద్యుత్తు మరెన్నో పథకాలు అందించడం జరిగినది ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టినటువంటి ముఖ్యమంత్రి గురించి కొండాపూర్ మండల్ ప్రచార కమిటీ చైర్మన్ బలిజ గూడెం నాగేష్ హరిదాస్పూర్ జాలిగుట్ట తాండ ప్రజలకు క్లుప్తంగా వివరించడం వలన ఆకర్షితులై తాండ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో పార్టీలో జరిగినది జరిగింది.





## గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 05:**

తెలంగాణ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు బరిగెల నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఒకేషనల్ సెక్రెటరీగా రవిందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.రవి, వైస్ ప్రెసిడెంట్ ఎం.కరుణాకర్, జాయింట్ సెక్రెటరీగా కటారపు తిరుపతిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ప్రాథమిక సభ్యుని మనోభావాలకు అనుగుణంగా సంఘం పనిచేస్తుందని, అలాగే ఇంకా క్రమబద్ధీకరణ కాని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూక్య రాజు, రవీందర్, నరసయ్య, శివరామకృష్ణ, సునీత, సురేష్, అనిత, అరుణ వెంకయ్య, రవి, చెంచు రాజు, కొమ్మలు, రమేష్, ఐలయ్య, ప్రభాకర్, నవీన్ కుమారస్వామి పాల్గొన్నారు.

